పనులను త్వరలో పూర్తి చేస్తాం

జెడ్‌సీ అపూర్వ చౌహాన్‌


డివిజన్‌లో పర్యటిస్తున్న జెడ్‌సీ అపూర్వ చౌహాన్‌ అధికారులు

మోతీనగర్‌: అల్లాపూర్‌ డివిజన్‌ పరిధిలో వివిధ దశల్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని జెడ్‌సీ అపూర్వ చౌహాన్‌ అన్నారు. డివిజన్‌ పరిధిలోని యునుస్‌ నగర్‌లో మహాప్రస్థానం హిందూ శ్మశాన వాటిక పనులు, సఫ్దార్‌నగర్‌లో ప్రపోజల్‌ రోడ్లు, వి.రామారావునగర్‌లో నిలిచిన నాలా విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జోనల్‌ కమిషనర్‌ మాట్లాడుతూ.. హిందూ శ్మశాన వాటిక పనులకు అదనపు నిధులు కేటాయించి పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్‌సీపీ చిన్నారెడ్డి, డీసీ రమేష్‌, శ్రీనివాస్‌, డీఈ ఆనంద్‌, ఏఈ ఎం. రంజిత్‌ కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామగ్రి అందజేత


జామెంట్రీ బాక్స్‌, ఇతర వస్తువులను అందజేస్తున్న ముకుందా తదితరులు

మోతీనగర్‌: మూసాపేట డివిజన్‌ కబీర్‌నగర్‌లో నేతాజీ పాఠశాలలో సుమారు 89 మంది విద్యార్థులకు జామెంట్రీ బాక్స్‌, పెన్సిల్‌ సెట్స్‌తో పాటు చదువుకు ఉపయోగపడే కిట్లను అవంతి నగర్‌ తోట యూత్‌ అసోసియేషన్‌ ప్రతినిధి ముకుందా బుధవారం అందజేశారు. మురళి ఆధ్వర్యంలో మిత్రులతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ప్రతి ఒక్కరూ విద్యార్థులకు చేయూతనివ్వాలన్నారు.

విద్యార్థులకు బ్యాగ్‌కిట్ల పంపిణీ


బ్యాగ్‌ కిట్లను అందజేస్తున్న కార్పొరేటర్‌ సబిహా బేగం తదితరులు

మోతీనగర్‌: రాజీవ్‌గాంధీ నగర్‌ ప్రభుత్వ పాఠశాల, అల్లాపూర్‌ నగర్‌ ఉర్దూ మీడియం విద్యార్థులకు పాఠశాల బ్యాగ్‌ కిట్లను బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే కృష్ణారావు సొంత నిధులతో విద్యార్థులకు అందజేసినట్లు కార్పొరేటర్‌ సబిహా బేగం తెలిపారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్‌ వీరారెడ్డి, నాగుల సత్యం, జ్ఞానేశ్వర్‌, జాహెద్‌ షరీఫ్‌ బాబు, అస్లాం, సయ్యద్‌ రియాజ్‌, అబ్దుల్‌ హమీద్‌, అబ్దుల్‌ సలీం, చాంద్‌ సాబ్‌, ముత్యాల దుర్గ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

చౌకబారు విమర్శలు మానుకోవాలి


సమావేశంలో పాల్గొన్న కేపీహెచ్‌బీకాలనీ, బాలాజీనగర్‌ బీఆర్‌ఎస్‌ నాయకులు

కూకట్‌పల్లి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై కాంగ్రెస్‌ నాయకులు చౌకబారు విమర్శలు మానుకోవాలని కేపీహెచ్‌బీ, బాలాజీనగర్‌ డివిజన్‌ బీఆర్‌ఎస్‌ నాయకులు అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్‌ను ప్రజలు ఓడించినా బుద్ధి రావడం లేదన్నారు. ఆల్విన్‌ ఎంప్లాయీస్‌ను నిట్ట నిలువునా మోసం చేసిన చరిత్రను ఎవ్వరూ మరువరన్నారు. చిరు వ్యాపారుల వద్ద డబ్బులు డిమాండ్‌ చేసిన చరిత్ర మర్చిపోయావా? అని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం ద్వారా రెండుసార్లు చేపల మార్కెట్‌లో టెండర్లు పిలిస్తే ఎవరూ రాలేదని, దీంతో కొంతమంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు షాపులను దక్కించుకున్నారని తెలిపారు. సమావేశంలో పవన్‌కుమార్‌, వెంకటేష్‌ చౌదరి, శరత్‌కుమార్‌, రాధేశ్యాం, నాగేశ్వర రావు, సత్యప్రకాష్‌, అనిల్‌, లక్ష్మణ్‌, గోపి, సాయి శ్రీనివాస్‌, రాజేష్‌ రాయ్‌, సర్వేశ్వర్‌రావు, బోగాది దినేష్‌, రవీందర్‌రెడ్డి, పృథ్వీరాజ్‌, రమేష్‌, శ్రీనివాస్‌, సురేష్‌ కుమార్‌, దేవరాజ్‌ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


చెరువులో ఆయిల్‌ బాల్స్‌ వదులుతున్న కార్పొరేటర్‌ వెంకటేష్‌ గౌడ్‌ తదితరులు

ఆల్విన్‌కాలనీ: సీజనల్‌ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ అన్నారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌ పరిధిలోని పరికి చెరువులో బుధవారం ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ కోసం ఎంఎల్‌ఓ ఆయిల్‌ బాల్స్‌ను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటి పరిసరాల్లో ఉన్న నీటి నిల్వలను తొలగించాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ ఎంటమాలజీ సిబ్బందికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, ఫారూఖ్‌, ఖలీం, స్వామి, రాజు, రవిసాగర్‌, రాము, ఎస్‌కె శావుద్‌, ఎంటమాలజీ సూపర్‌వైజర్‌ నరసింహులు, ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై అలసత్వం వహిస్తే చర్యలు


అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: పారిశుద్ధ్య పనుల నిర్వహణపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పారిశుద్ధ్య పనుల నిర్వహణ పనులపై, భవన నిర్మాణ వ్యర్థాల తరలింపుపై ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీల్లో పేరుకుపోయిన చెత్త కుప్పలు తొలగించుటలో రాంకీ సిబ్బంది, జీహెచ్‌ఎంసీ అధికారుల మధ్య సమన్వయ లోపంతో పారిశుద్ధ్య పనులు కుంటు పడటంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీ, బస్తీలు, ప్రధాన రహదారులపై చెత్త కుప్పలు పేరుకుపోవడంతో వర్షాల వల్ల డ్రైనేజీల్లో చెత్త నుంచి నీటి ప్రవాహం సాఫీగా సాగకుండా వరదలకు కారణం అవుతున్నాయన్నారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణ ఇక నుంచి సక్రమంగా జరిగేలా చూడాలని, ఏఎంఓహెచ్‌ల పర్యవేక్షణ ఎప్పుడూ ఉండాలని సూచించారు.

విద్యుత్‌ సమస్యలపై సమీక్ష

ఎమ్మెల్యే గాంధీ విద్యుత్‌ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజా అవసరాల దృష్ట్యా కొత్త సబ్‌ స్టేషన్‌లు త్వరగా ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట స్థల సేకరణ కోసం తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. వివిధ ప్రాంతాల్లో శిథిలావస్థకు చేరిన కరెంటు పోల్స్‌ను తొలగించి, వాటి స్థానంలో నూతన పోల్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్‌ అధికారులు ఎస్‌ఈ వెంకన్న, కొండాపూర్‌ డీఈ గర్తమంత్‌రెడ్డి, గచ్చిబౌలి డీఈ రవికుమార్‌, కొండాపూర్‌ ఏడీఈ కమలాకర్‌ రెడ్డి, చందానగర్‌ ఏడీఈ శ్యామ్‌ ప్రసాద్‌, నల్లగండ్ల ఏఈ వెంకటరమణారెడ్డి, అల్లాపూర్‌ ఏఈ శ్రీనివాస్‌ పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు


ర్యాలీలో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు, నాయకులు

జాతీయ భావాలు అలవర్చుకోవాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- 400 మీటర్ల జాతీయ పతాకంతో ర్యాలీ
- పాల్గొన్న విద్యార్థులు, నాయకులు

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: నాటి స్వాతంత్య్ర పోరాట చరిత్రను ప్రతి ఒక్కరికి వివరించాలని, జాతీయ భావాలను అలవర్చుకునే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. బుధవారం ఓల్డ్‌ బోయిన్‌పల్లి డివిజన్‌ కార్పొరేటర్‌ ముద్దం నర్సింహయాదవ్‌, మక్తాలా ఫౌండేషన్‌ వ్యవస్థాపకుడు జలందర్‌గౌడ్‌ ఆధ్వర్యంలో హస్మత్‌పేట అంబేద్కర్‌ విగ్రహం నుంచి ఓల్డ్‌ బోయిన్‌పల్లి లాస్ట్‌ బస్టాప్‌ వరకు 400 మీటర్ల త్రివర్ణ పతాకంతో వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్య్ర సమరయోధుల స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో బాలానగర్‌ కార్పొరేటర్‌ రవీందర్‌రెడ్డి, నాయకులు ఇర్ఫాన్‌, మేకల హరినాథ్‌, మక్కాల సత్యనారాయణ, కర్రె జంగయ్య, సయ్యద్‌ ఏజాజ్‌, మక్కాల నర్సింగ్‌రావు, బాలరాజ్‌, మట్లి శ్రీను, రాజు, నాగేష్‌, రాజు, యాదగిరి, పోచయ్య, లలిత, ఉదయరాణి, సరోజదేవి, దుర్గ, సంతోషి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: బాలానగర్‌ శ్రీశ్రీనగర్‌లో షార్ట్‌ సర్క్యూట్‌తో కిరాణా షాపు దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్‌ ఆవుల రవీందర్‌రెడ్డితో కలిసి కిరాణా షాపు వద్దకు వెళ్లి బుధవారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

మంద కృష్ణ మాదిగను కలిసిన నేతలు

ఓల్డ్‌బోయిన్‌పల్లి: మంద కృష్ణమాదిగను ఓల్డ్‌ బోయిన్‌పల్లి డివిజన్‌ ఎమ్మార్పీఎస్‌ నాయకులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఓల్డ్‌ బోయిన్‌పల్లి డివిజన్‌ ఎమ్మార్పీఎస్‌ ఇన్‌చార్జి మంద మధుకర్‌ తదితరులు పాల్గొన్నారు.


ఉచిత ఆపరేషన్లు

మోతీనగర్‌: కూకట్‌పల్లిలోని ఆకార్‌ ఆశ ఆసుపత్రి, సైబరాబాద్‌ పోలీసులు సంయుక్త ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించే ఉచిత ఆపరేషన్లను సద్వినియోగం చేసుకోవాలని అల్లాపూర్‌ పోలీస్‌స్టేషన్‌ గాయత్రి నగర్‌ సెక్టార్‌ ఎస్‌ఐ దేవరాజ్‌ బుధవారం పేర్కొన్నారు. పేదరికంలో ఉన్న చిన్నారులకు ఉచిత చికిత్స కోసం అవసరమైన వారు అల్లాపూర్‌ పోలీస్‌స్టేషన్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. శరీర వైకల్యం, పుట్టుకతో అంగవైకల్యం, కాలిన గాయాలు, గ్రహణ మొర్రి వంటి దీర్ఘకాల సమస్యలకు చికిత్స అందిస్తారని తెలిపారు.

వినాయక భక్త బృందం నూతన కమిటీ ఎన్నిక

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని వినాయక భక్త బృందం కమిటీ చైర్మన్‌ నాయినేని సూర్యప్రకాష్‌ సమక్షంలో బుధవారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి. రామారావు, కన్వీనర్లుగా అర్వపల్లి సూర్యరావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, కోశాధికారిగా చౌదరి సూర్యారావు, సలహాదారులుగా అంతయ్యగారి జలంధర్‌రావు, నాయినేని పద్మారావు, చౌదరి నర్సింగరావు, మాధవరం కాంతారావు, ప్రధాన కార్యదర్శులుగా గొట్టిముక్కల వెంకట్‌రావు, వడ్డేపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా యాంజల పద్మయ్య, నాయినేని పవన్‌కుమార్‌, ఆకుల వెంకటస్వామి, ములుగు ప్రకాష్‌రావు, వడ్డేపల్లి రంగారావు, కార్యదర్శులుగా అనంత నాగరాజు, డి. వెంగళరావు, శంకర్‌చౌదరి, యంజాల మల్లేష్‌, చెదుర్పల్లి శ్రీనివాస్‌ గౌడ్‌, సంయుక్త కార్యదర్శులుగా ఈరంటి సాయికుమార్‌, కృష్ణప్రియ, కట్ట శంకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్‌మీట్‌


బహుమతి అందజేస్తున్న ఎస్‌ఐ

ఆల్విన్‌కాలనీ: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని భాష్యం విద్యార్థులకు బుధవారం స్పోర్ట్స్‌ మీట్‌ నిర్వహించారు. ఎస్‌ఐ మురళి ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. గెలిచిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జెడ్‌ఈఓ శిరీష, ప్రిన్సిపాల్‌ శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి

మేడ్చల్‌–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ గౌతమ్‌



సాక్షి, సిటీబ్యూరో: పట్టణాలు, గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని మేడ్చల్‌–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్‌ గౌతమ్‌ పేర్కొన్నారు. రోజువారీగా నిర్వహిస్తున్న సర్వే ఆధారంగా పల్లెలు, పట్టణ ప్రాంతాలలో వైద్య పరీక్షలు చేపడుతూ పరిస్థితులను అనుగుణంగా అంబులెన్సులు, మందులు, రాపిడ్‌ టెస్ట్‌ కిట్లను అందుబాటులో సిద్ధంగా ఉంచాలన్నారు. బుధవారం సీజనల్‌ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్‌ గౌతమ్‌ మట్లాడుతూ... పాఠశాలలు, రెసిడెన్షియల్‌ పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించి పరిశుభ్రత, ఆహార, ఆరోగ్య విషయాలపై మండల ప్రత్యేక అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరాన్ని బట్టి ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి, రోజువారీ సమాచారాన్ని అందించాలని స్పష్టం చేశారు. వీధి కుక్కలు, కోతులను నియంత్రించేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్‌ ఆస్పత్రులలో నమోదైన డెంగీ కేసుల వివరాలను గుర్తించి రోగులకు కావలసిన ప్లేట్‌లెట్స్‌ ఎక్కించడానికి తగినంత రక్తాన్ని నిలువ ఉంచుకోవాలన్నారు. డెంగీ, వైరల్‌ జ్వరాలతో వచ్చినవారికి ఆయా ఆస్పత్రుల్లో అత్యవసర వైద్య సదుపాయాలను కల్పిస్తూ అదనంగా కావలసిన మందులు, బెడ్లు, రాపిడ్‌ టెస్ట్‌ కిట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌ రాధికాగుప్తా, డీఎంహెచ్‌ఓ డాక్టర్‌ రఘునాథ్‌స్వామి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌ దరఖాస్తుల పరిశీలనపై దృష్టి సారించాలి

అదనపు కలెక్టర్‌ రాధికా గుప్తా

సాక్షి, సిటీబ్యూరో: ఎల్‌ఆర్‌ఎస్‌ దరఖాస్తుల ప్రాసెసింగ్‌పై పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీల్లో సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్‌ రాధికాగుప్తా (స్థానిక సంస్థలు) ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎల్‌ఆర్‌ఎస్‌ దరఖాస్తుల ప్రాసెసింగ్‌పై నిర్వహించిన ఓరియంటేషన్‌ ప్రోగ్రామ్‌లో ఆమె మాట్లాడారు. కచ్చితమైన ప్రణాళికతో పక్కాగా సర్వే చేసేందుకు సులభంగా సంబంధిత విషయాలను సకాలంలో పరిష్కరించడానికి తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలు, విధి విధానాలకు సంబంధించిన సూచనలను అదనపు కలెక్టర్‌ అందించారు. ఎల్‌ఆర్‌ఎస్‌ దరఖాస్తుల ప్రాసెసింగ్‌ కోసం రెవెన్యూ, టౌన్‌ ప్లానింగ్‌, ఇరిగేషన్‌, పంచాయతీ అధికారులతో బృందాలుగా ఏర్పాటుచేసి, మొబైల్‌ ఫోన్‌ ద్వారా ఆన్‌లైన్‌లో పొందుపరచడానికి అవసరమైన చర్యలను తీసుకుంటామన్నారు. ఇందులో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, పంచాయతీ కార్యదర్శులు, టౌన్‌ ప్లానింగ్‌ అధికారులు, అసిస్టెంట్‌ ఇంజినీర్లు (నీటిపారుదల శాఖ), ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు భూమి పూజ


భూమి పూజ చేస్తున్న సునీతా మహేందర్‌రెడ్డి

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: ఓల్డ్‌ బోయిన్‌పల్లి డివిజన్‌లోని హస్మత్‌పేట చౌరస్తాలో దుర్గమ్మ, ఎల్లమ్మ ఆలయాల నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. మాల్కాజ్‌గిరి పార్లమెంట్‌ కాంగ్రెస్‌ ఇన్‌చార్జి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్‌ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వారికి టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి శాలువా కప్పి సన్మానించారు. అన్నదానంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జంగం కనకరాజుయాదవ్‌, అంజీ, షాయిన్‌షా, ఏర్వా శ్రీరాం, సందీప్‌, మల్లికార్జునయాదవ్‌, మక్కాల నర్సింగ్‌రావు, కాసు అశోక్‌, మక్కాల సత్యనారాయణ, అశోక్‌, భరత్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

హర్‌ ఘర్‌ తిరంగా ర్యాలీ



ఆల్విన్‌కాలనీ: హర్‌ఘర్‌ తిరంగా కార్యక్రమంలో భాగంగా కూకట్‌పల్లి బీజేపీ అధ్యక్షులు అనంత నాగరాజు అధ్యక్షతన జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కెనడీ స్కూల్‌ విద్యార్థులు, అధ్యాపకులు, మైత్రీనగర్‌ కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

మహిళా మోర్చా ఆధ్వర్యంలో...


తిరంగా యాత్రలో పాల్గొన్న కార్పొరేటర్‌ మహేందర్‌ తదితరులు

మోతీనగర్‌: మూసాపేట డివిజన్‌ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మోతీనగర్‌ నుంచి కబీర్‌నగర్‌, పీఆర్‌నగర్‌, హమాలి బస్తీ మీదుగా మోతీనగర్‌ చౌరస్తా వరకు బుధవారం తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్పొరేటర్‌ కోడిచెర్ల మహేందర్‌ హాజరై మాట్లాడారు. స్వాతంత్య్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నలంద పాఠశాల హెచ్‌ఎం అనిత, ఉపాధ్యాయులు కరస్పాండెంట్‌ ఫణిదర్‌, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం


సీఐ వెంకటేశ్వర్‌రావును సన్మానిస్తున్న విద్యార్థులు

కూకట్‌పల్లి: క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని కేపీహెచ్‌బీ సీఐ ఎం. వెంకటేశ్వర్‌రావు అన్నారు. జేఎన్‌టీయూలో జేఎన్‌టీయూ ప్రొటెక్షన్‌ ఫోర్స్‌ ఆధ్వర్యంలో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా బుధవారం క్రికెట్‌ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో రాహుల్‌ నాయక్‌, చంద్రశేఖర్‌ పటేల్‌, రంజిత్‌యాదవ్‌, అశృత్‌, అనీష్‌ గౌడ్‌, రోహిత్‌, కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌ దాఖలు


నామినేషన్‌ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేస్తున్న అన్నెం కోటిరెడ్డి

మోతీనగర్‌: మూసాపేట డివిజన్‌ అవంతి నగర్‌ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష ఎన్నికల నామినేషన్ల ముగింపు రోజు లయన్‌ అన్నెం కోటిరెడ్డి తన మద్దతుదారులతో కలిసి బుధవారం నామినేషన్‌ వేశారు. అదేవిధంగా నర్సిరెడ్డి తన మద్దతుదారులతో నామినేషన్‌ వేశారు. కార్యక్రమంలో బాకారం భిక్షపతి, బి. ఫణికుమార్‌, రంగారెడ్డి కేపీఎల్‌ నాయుడు, వీరేష్‌, కిరణ్‌కుమార్‌, బ్రహ్మచారి, ధర్మయ్య గౌడ్‌, రూపేష్‌, ప్రసాద్‌ పాల్గొన్నారు.